కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

గురువారం 15 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు




## పోలింగ్ సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలి

### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కంట్రోల్ రూమ్ లో జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి తీరును కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పి.గౌతమి (మిగతా 2లో)



# పువ్వుకు ఓటేస్తే రాముడికి వేసినట్లే



**సూర్య గంభీరావు పేట / రాజన్న సిరిసిల్ల**

- మన కల నెరవేర్చిన మోదీని మళ్లీ ప్రధానిని చేద్దాం
- కాళేశ్వరం ప్రాజెక్టును కేంద్ర డ్యామ్ సేఫ్టీ బృందం ఎన్నడో సందర్శించింది
- కాళేశ్వరం బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- సిరిసిల్ల జిల్లాలో కొనసాగుతున్న ప్రజాహిత యాత్ర



2లో...



# ఆన్‌లైన్ బుకింగ్‌తో ఇసుక సరఫరా

- ❖ ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి ఈ విధానం..
- ❖ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో భవన నిర్మాణాల, ఇతర అవసరాలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి మన ఇసుక వాహనం వెబ్‌సైట్ ను ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్‌లోని మినీ సమావేశ (మిగతా 2లో)



## లోకసభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు జరగాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రానున్న కరీంనగర్ లోకసభ ఎన్నికల కౌంటింగ్ కొరకు పకడ్బందీ ఏర్పాట్లు జరగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో లోకసభ ఎన్నికల కౌంటింగ్ కొరకు (మిగతా 2లో)

## అసెంబ్లీ సమావేశంలో ఏకవచనంతో సంబోధించడం సరికాదు

- రైతాంగం పక్షాన పోరాటం చేస్తే అక్రమ కేసులు పెట్టారు
- ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**



అసెంబ్లీ సమవేశాల్లో భాగంగా బుధవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శాసన సభలో మెదటి సారిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులైన హరీష్ రావు, కెటిఆర్ మాట్లాడే ధోరణిని ఆయన తప్పుపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, శాసన సభ్యులు ఉన్న సభలో వారిని ఉద్దేశించి ఏకవచనంతో మాట్లాడటం చాలా బాధాకరమన్నారు. కాళేశ్వరం నీటిని మేడారం, మిడ్ మనేరు ద్వారా సిరిసిల్లకు, సిద్దిపేటకు, గజ్వేల్ కి తీసుకెళ్లారు కానీ మా ప్రాంతానికి మాత్రం నీటినీ (మిగతా 2లో)

## డెలివరీ సమయంలో మహిళా మృతి

- హాస్పిటల్ ముందు బంధువుల ఆందోళన

**సూర్య జమ్మికుంట**

గర్భిణి డెలివరీ సమయంలో మత్తు డాక్టరు నిర్లక్ష్యానికి అమె మృతి చెందింది అని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. మృతురాలి భర్త బొంగోని శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన తాను (మిగతా 2లో)



# భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

## - దేవాలయాల్లో సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య, హుజురాబాద్**

సరస్వతి దేవి అమ్మవారి జయంతి సందర్భంగా బుధవారం హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల శ్రీ సరస్వతి దేవి ఆలయంలో భక్తిశ్రద్దలతో వసంత పంచమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వేద పండితులు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరింపజేశారు. దేవాలయ



ఆవరణలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి తిరునగిరి తిరుమలేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు తమ పిల్లల అక్షరాభ్యాస కార్యక్రమం కోసం సరస్వతీ పూజలను, గణపతి పూజలను వేద పండితులు వానమామలై లలిత కుమారా ఆచార్యులు, పరాంకుశం అనంత కుమార్, కుర్జి ప్రదీప్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్ మొలుగు సృజన కుమారి, పూర్ణచందర్, వెంకటరెడ్డి, ముత్యం రాజు, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి సబ్ ప్లాన్ ఊసేది..

### - బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



మహాత్మా జ్యోతిబా పూలే పేరుతో బిసి సబ్ ప్లాన్ తీసుకొస్తామన్న కాంగ్రెస్ పార్టీ తొలి ఓటన్ అకౌంట్ బడ్జెట్ లో దాని ఊసే తీసుకురాలేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రశ్నించారు. మంకమ్మతోటలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే బీసీ సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఐదేండ్లకు గాను లక్ష కోట్లు పూలే సబ్ ప్లాన్ తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో స్పష్టంగా గొప్పగా పేర్కొన్నదని తెలిపారు. బడ్జెట్లో మాత్రం 60 శాతంగా జనాభా ఉన్న బీసీలకు రూ 8000/- కోట్లు కేటాయించడమేంటని ధ్వజమెత్తారు. ఈ నిధులు బీసీల అభ్యున్నతికి ఏమాత్రం సరిపోవని తెలిపారు. ఈ ఎనిమిది వేల కోట్లలో బీసీల , అగ్రకులాల సంక్షేమం , కళ్యాణ లక్ష్మి నిధులు, ఫీజు రియింబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలకు 3400 కోట్లు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఇక మిగిలిన కొద్ది మొత్తం నిధులతో బీసీల అభివృద్ధి ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు బీసీల బడ్జెట్ ను వెంటనే రూ.20 వేల కోట్లకు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, మెరుగు పరుశురాం, మధు, వాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా అక్షరాభ్యాసాలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణములోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా అంగరంగ వైభవంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు. కోరిన కోరికల కొంగు బంగా రంగా నిలుస్తున్న జ్ఞాన సరస్వతి ఆలయంలో తల్లిదండ్రులు వారి చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భాష్యం నవ్య కుమార్ వేద పండిత మంత్రచారణ మధ్య పిల్లలకు అక్షర శ్రీకారానికి పూజ నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. మానవునిలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే అమ్మవారు జ్ఞాన సరస్వతి అని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి పొట్లేత్తిన భక్తులకు అర్చన నిర్వహించి భక్తులందరికీ ఆశీర్వచనాలను అందజేశారు.వసంత పంచమి పర్వదినం సందర్భంగా ఆలయము భక్తులతో కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుండి భక్తులు ఆలయాన్ని సందర్శించి అక్షరాభ్యాసాలను నిర్వహించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చర్యలను చేపట్టింది.



## సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో వీణవంక సమ్మక్క – సారలమ్మ జాతర పోస్టర్ ను చైర్మన్ పాడి రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జాతర ఉత్సవ కమిటీ పోస్టర్ ను ఆవిష్కరించి జాతర ఏర్పాటు పనులను ప్రారంభించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గంగాడి రాజిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ రఘుపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఈనెల 21 న సమ్మక్క గద్దెకు, 22న సారలమ్మ గద్దెకు, 23 న మొక్కులు చెల్లించుకొనుట జరుగుతుందని, మినీ మేడారం వలె పేరొందిన ఈ వీణవంక జాతరకు పక్కనే నీటి వసతి, చక్కటి బస్ రవాణా మార్గం, రైలు మార్గం కలిగి ఉంది. ప్రతి ఏటా దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు గతం కన్న మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, జాతర కు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఐలయ్య, కో ఆప్షన్ మెంబర్ హమీద్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, కమిటీ సభ్యులు మాదాసు సునీల్, నీల ఎల్లయ్య, అమృత ప్రభాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ హరి హర క్షేత్రమందు ప్రతిష్ఠించినటువంటి శ్రీ యోగ నరసింహ స్వామి వారి రెండవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మీ సహిత యోగ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దండం రాజు, ఫణీందర్ రావు ఆధ్వర్యంలో విశేషముగా నిర్వహించడం జరిగింది. సాయంకాలం గ్రామ పురవీధుల గుండా ఉత్సవమూర్తుల శోభాయాత్ర భక్తుల మంగళహారతుల నడుమ కోలాట నృత్యములతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు దాతల సహకారంతో దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు.

## హుజురాబాద్ ఎంపీడీవో గా సునిత

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టి. సునీతను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత కాలం హుజురాబాద్ ఎంపీడీవో గా ఉన్న టి. జయశ్రీ ని జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా చిట్యాల ఎంపీడీవో గా ప్రభుత్వం బదిలీ చేయగా, హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి ఎంపీడీవో గా పని చేస్తున్న సునీతను హుజురాబాద్ కు బదిలీ చేశారు. కాగా బుధవారం ఆమె ఎంపీడీవో గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సూపరిండెంట్ కామిరెడ్డి జీవన్ రెడ్డి, ఎంపీవో వేముల సురేందర్, కార్యదర్శులు రాము, రాజేందర్, మధుసూధన్, సుష్మ, శిరీష, కవిత, సరిత, స్వప్న తదితరులు అభినందించారు.

## శిశు మందిర్ లో సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సరస్వతి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 22 మందికి అక్షరాభ్యాసం చేయించారు. ఇదిలా ఉండగా ఈ పాఠశాల పూర్వ విద్యార్థి నార్ల వెంకటేశ్వర్లు ప్రత్యేక శిశు వాటిక గదికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిని అధ్యక్షుడు జోజుల ప్రహ్లాద రావు, సమితి కార్యదర్శి ఐత బాబన్న, సభ్యులు వెన్నం పల్లి నారాయణ, పూర్వ విద్యార్థులు, ప్రధాన ఆచార్యులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

**సూర్య, గన్నేరువరం**



మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన పంబాల కొమురయ్య(54)అనే రైతు బుధవారం అనుమానాస్పద స్థితిలో తన వ్యవసాయ పొలం వద్ద మృతి చెందాడు. పోలీసులు కుటుంబ సభ్యుల కథనం మేరకు పంబాల కొమురయ్య తన ద్విచక్ర వాహనంపై భార్య విజయని తీసుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల వద్ద దింపి పొలం వద్దకు వెళ్లాడు. అనంతరం ఉపాధి హామీ పనుల నుంచి ఇంటికి వచ్చిన భార్య భర్త రాకపోవడంతో భావి వద్దకు వెళ్ళింది. అక్కడ గాలింపు చేపట్టగా పొలం గట్టుపై మృతి చెంది ఉన్నాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. అలాగే సంఘటన స్థలానికి ఏఎస్ఐ లక్ష్మీనారాయణ హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామిలు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మోచేతులు నుదుటిపై గాయాలను గుర్తించారు. మృత దేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతికి గల పూర్తి కారణాలు తెలియవలసి ఉంది. మృతుడికి కుమారుడు రాజశేఖర్ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక మంకమ్మ తోటలోని శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును ట్రాఫిక్ సిఐ కరీముల్లా ఖాన్, ఎస్ఐ సాగర్ నిర్వహించారని కళాశాల చైర్మన్ ముద్దిసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ యువత ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధన పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ఎగ్జామ్ బ్రాంచ్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, లైబ్రేరియన్ రాకేష్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంపై విస్తృత ప్రచారం

**సూర్య, హుజురాబాద్:**



తెలంగాణ ప్రాంత ప్రజల గిరిజన దేవత అయిన సమ్మక్క జాతరకు వెళ్లే భక్తులు తమ వెంట ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా బట్ట సంచులు ఉపయోగించాలని కోరుతూ బుధవారం హుజురాబాద్ లో సామాజిక కార్యకర్త నలుబాల వేణు గోపాల్ సైకిల్ పై విస్తృత ప్రచారం నిర్వహించారు. మేడారం వెల్లె భక్తులు ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, బాటిల్స్ వాడడం సరికాదని, వాటి వాడకం వల్ల అడవి ప్రాంత పరిసరాలు పాడైతాయని అన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, బాటిల్స్ వాడటం వలన వాతావరణం సమతుల్యత దెబ్బతింటుందని, ప్లాస్టిక్ బదులు బట్ట సంచులు, జూట్ బ్యాగ్ లు స్టీల్ గ్లాసులు, ప్లేట్లు వాడటం వలన జీవరాసులు ప్రమాదాల బారిన పడవని అన్నారు. అడవిలో విందులు చేసుకొని ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వేయరాదని ఆయన కోరారు.

## కోరుట్ల మున్సిపల్ కమీషనర్ గా తిరుపతి

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ గా కోరుట్లలో మున్సిపల్ ఆర్ఓ గా పనిచేస్తున్న తిరుపతి నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు తిరుపతి బుధవారం కమీషనర్ గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పనిచేస్తున్న రాజేశ్వర్ భూపాలపల్లి కమిషనర్ గా బదిలీ అయ్యారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## - నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మనోహర్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మనోహర్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీ పైన శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది స్వశక్తి మహిళలకు సర్టిఫికెట్స్, స్టైపెండ్ చెక్స్ ను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణానికి జూటు బ్యాగులు మేలు చేస్తాయి అలాగే ప్లాస్టిక్ బ్యాగులను పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయి అన్నారు. వీటితోపాటు ప్లాస్టిక్ బ్యాగులు అనారోగ్యాన్ని కలిగిస్తాయని తెలిపారు. జూట్ బ్యాగ్స్ వీటిని జనపనార సంచులని కూడా అంటారని, ఇవి పర్యావరణానికి మేలు చేసే బ్యాగులు ఇవి భూమిలో త్వరగా కలిసిపోతాయని తెలిపారు.



అలాగే జ్యూట్ బ్యాగులకు జగిత్యాల జిల్లాలో మంచి పొటెన్షియల్ మార్కెట్ ఉంది మన లక్ష్యం పూర్ లో తయారైన బ్యాగులకు బ్రాండింగ్ మార్కెటింగ్ తో పాటు నాబార్డ్ ద్వారా ఏర్పాటు చేసే మేలాలకు కూడా స్వశక్తి మహిళలను పంపించడం జరుగుతుందని వివరించారు. ఈ 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రోజుకు 50 రూపాయల చొప్పున 15 రోజులకు 750 రూపాయల చెక్కులతోపాటు ఒక్కొక్కరికి సర్టిఫికెట్స్ ను కూడా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సుధీర్ మాట్లాడుతూ ఈ జ్యూట్ బ్యాగులు మంచి నాణ్యమైన బ్యాగులు వీటిని మన స్వసక్తి సంఘాల ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తామని తెలిపారు అలాగే మరో ముఖ్య అతిథి లీడ్ బ్యాంకు మేనేజర్ పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ అనంతరము యూనిట్ యూనిట్ నెలకొల్పే మహిళలకు మా యొక్క బ్యాంకు ద్వారా రుణాలను అందించి వారికి పీఎంఈజీపి సబ్సిడీ రుణాలను కూడా వచ్చేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ వీరితోపాటు డిఆర్డిఏ ఏపీఎం గంగాధర్ సిసి మరియు వీరితోపాటు య.పి.టి.సి. సునీత లక్షన్, మాజీ సర్పంచ్ జాన్ అలాగే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కార్తీక్,సమాఖ్య అధ్యక్షురాళ్లు సత్తెమ్మ, నవ్య, వివో ఏలు రాజ్యలక్ష్మి భాగ్య మాస్టర్ ట్రైనర్ స్వప్న 30 మంది స్వస శక్తి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల ఆనవాలు

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని మన్నేగుడేం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు తెల్లవారు జామున పాఠశాల ప్రదనోపా ధ్యాయుని కార్యాలయం ముందు క్షుద్ర పూజలు చేసిన ఆనవాల్లు కనిపించాయి.ఎవరో గడిముందు ముగ్గు వేసి ముగ్గులో కోడిగుడ్డు,నిమ్మకాయలు పెట్టారు.ఈ విషయమై గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్,ఎంపీటీసీ రవీందర్ రావు, గ్రామ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లినట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు యాల్ల మధుసూధన్ రెడ్డి తెలిపారు. ఎవరో కావాలని విద్యార్థులను,విద్యార్థుల తల్లదండ్రులు భయాందోళనకు గురి కావాలని ఉద్దేశం తో చేసిన పిచ్చి చర్య అని,ఎవరూ భయపడవద్దని కోరారు

## ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేద్దాం

**-ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్**

**సూర్య- కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర సాధనకై అలుపెరుగని పోరాటాల ద్వారా ఉద్యమాలు నిర్వహించి స్వరాష్ట్రం సాదించిన ఉద్యమాకారులతో కలిసి ఈనెల 17న హైదరాబాద్ హోటల్ సెంట్రల్ కోర్ట్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తెలిపారు. బుధవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పాత్రికేయులతో పేట భాస్కర్ మాట్లాడుతూ సాదించుకున్న తెలంగాణలో గత పాలకులు ఉద్యమకారులను విస్మరించారని వ్యతిరేకులకు అందలం ఎక్కించారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను అదుకుంటామని రెండు వందల యాభై గజల ఇంటి స్థలంతో పాటు నిర్మాణం చేయిస్తామని ప్రజాపాలనలో సైతం అప్స్ ఇచ్చారని ఇలాంటి అనేక అంశాలపై టిపిఎస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం అధ్యక్షతన చర్చించే ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పేట భాస్కర్ ఉద్యమకారులను కోరారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ కమిషనర్ తిరుపతి

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా బి. తిరుపతి నీ ప్రభుత్వం నియమించగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్ (LB) శదివాకర్ TSని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న టి.రాజేశ్వర్ని భూపాలపల్లి కమిషనర్ గా బదిలీ చేస్తూ కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా బి. తిరుపతి ని నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినారు.

## నేడు బంజారా ఉద్యోగులకు సెలవు

**సూర్య జగిత్యాల టౌన్**

బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం బంజారా ఉద్యోగ,ఉపాధ్యాయులకు గురువారం ప్రత్యేక సెలవు ప్రకటించిందని టీ జీ యు యస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవో నంబర్ 252 ద్వారా ప్రత్యేక సెలవును కేటాయించి బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉపయోగించుకొనుటకు అవకాశం ఇచ్చిందన్నారు. సెలవు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వంకు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీ జీ యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునవాత్ రాజు,ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ ధన్యవాదాలు తెలిపారు.



## దేశవ్యాప్త సమ్మె భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**సూర్య- కోరుట్ల**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె భారత్ బందును విజయ వంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు. బుధవారం కోరుట్ల డివిజన్లోని మున్సిపల్ కార్మికులతో సన్నాహక సదస్సు వాల్పోస్టర్ విడుదల చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రాల్లోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు గడిచిన దేశంలోని ప్రజలకు రైతులకు కార్మిక వర్గాలకు ఎలాంటి మేలు చేయలేదన్నారు.బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తుందన్నారు. కనీస వేతనాలజీవోలు లేవు ఎనిమిది గంటల పనికి బదులుగా 12 గంటలు పెంచి సాధారణ సెలవులు కూడా ఇవ్వడం లేదన్నారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈపీఎఫ్ బోర్డు నుండి కనీస పెన్షన్ 10000 పెంచాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ విడుతలవారీగా పేర్మినెంట్ చేయాలని మున్సిపాలిటీలో టాక్సు వసూలుకు సంబంధం లేకుండా స్పెషల్ ఫ్రెండ్ ఇచ్చే ప్రభుత్వం వేతనాలు ప్రతినెల ఐదులోగా ఇవ్వాలన్నారు కేంద్ర ప్రభుత్వంరైతుల సమస్యలు పరిష్కరించాలని తరచూ పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ లపైన జిఎస్టి తగ్గించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రతి ఇల్లు లేని పేదవాడికి ఇల్లు ఇవ్వాలని అన్నారు. పై పేర్కొన్న సమస్యలపై కార్మికులు ప్రజానికం పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ రాజు, సాయిలు, నరసింహులు, గంగారం, సుగుణ, నవీన్, రమేష్ ,గంగు రవి తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటికి సమస్య లేకుండా ఏర్పాట్లు...

**- అదనపు కలెక్టర్ దివాకర**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వచ్చే వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. బుధవారం రోజున IDOC సమావేశ మందిరంలో మండల పంచాయతీ అధికారులు, ఏ.ఈ.లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎండాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. పైప్ లైన్ లీకేజీ లు, మరమ్మత్తులు, అవసరమైన ఏర్పాట్లు నిర్వహించాలని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలు వచ్చే బుధవారం లోగా ఫోటోలు, సంభందిత పంచాయతీ కార్యదర్శుల సంతకాలతో ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. నీటి సమస్య త్రాగునీటి సమస్యలు నివారించెందుకు అవసరమైతే హైరింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 25 లోగా వంద శాతం పన్ను వసూళ్లు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, మిషన్ భగీరథ ఈ ఈ శేఖర్, డిప్యూటీ సీఈఓ రఘువరన్, పంచాయతీ రాజ్ ఈఈ రహమాన్, జిల్లా పంచాయతీ అధికారి దేవారాజ్, ఎంపీడీఓ లు, ఎంపిఓ లు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థిదశ నుండే ఉన్నత లక్ష్యం కోసం పని చేయాలి

**- జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల టౌన్**



విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని మంచి మార్గంలో నడవాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను అన్ని రంగాల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో విద్యార్థులు యువకులు మద్యం, మత్తుకు బానిసలు కాకుండా జాగ్రత్త పడలన్నారు. అఖిల భారత విద్యార్థి సమైఖ్య విద్యార్థి ఉద్యమాలతో పాటు విద్యార్థులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని డి ఈ ఓ జగన్మోహన్ రెడ్డి కోరారు. రాబోయే ఎస్సెస్సి బోర్డ్ పరీక్షలలో ప్రతి విద్యార్థి మంచి గ్రేడ్లు సాధించి తల్లిదండ్రులు, పాఠశాల , జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ ,పట్టణ అధ్యక్షుడు శివసాయిరెడ్డి, సంయుక్త కార్యదర్శి రాహుల్, కౌన్సిల్ సభ్యుడు నాగరాజు, ఓంకార్, అనిల్ , సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యాలయం, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి జన్మదినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉదయం అర్చకులు ప్రవీణ్ శాస్త్రిచే సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా విద్యాభ్యాసం ప్రారంభించే 30 మంది చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గట్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంగనభట్ల సంతోషి, డైరెక్టర్లు సంగనభట్ల దినేష్, తోట శంకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో 16న టీ-లైఫ్ సంస్థ ప్రారంభం

**సూర్య జగిత్యాల టౌన్**



మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమకాళ్ళ మీద తాము నిలబడాలనే ధృఢ సంకల్పంతో టి-లైఫ్ అనే సంస్థను ఏర్పాటు చేశామని టీ-లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపర్తి దీపికా రెడ్డి అన్నారు. మహిళ సాధికారికత దిశగా అడుగులు వేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు శిక్షణ ఇప్పిస్తు, అందుకోసం తీవ్ర కృషి చేస్తున్నామని దీపికా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు ఆయా రంగాల్లో శిక్షణ ఇప్పించి వారికి ఉపాది అవకశాల కల్పన కోసం టీ-లైఫ్ మహిళ ఆర్గనైజింగ్ సంస్థ జగిత్యాలలో ఏర్పాటు జరుగుతుందన్నారు. ఈనెల16 న జగిత్యాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావా వసంత, జిల్లా కలెక్టర్ షేక్ యాష్మీన్ భాషా, జిల్లా జడ్జి నీలిమ, అదనపు కలెక్టర్ లత,డి ఎస్పీ రఘు చందర్, డాక్టర్ కనకదుర్గ తదితర ప్రముఖులచే టి-లైఫ్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని టి-లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపర్తి దీపికా రెడ్డి తెలిపారు. మహిళలు ఈ సంస్థ ద్వారా శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందాలని టి-లైఫ్ జగిత్యాల జిల్లా ఆర్గనైజర్ పొన్నాల శిరీషా రెడ్డి కోరారు.

## ఈ నెల 17 న జగిత్యాలలో ఉద్యోగ మేళ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 17 న జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐడివోసి లో రెండవ అంతస్తు రూం నంబర్ 218 లో ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధికల్పనాధికారి సత్తెమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని అపోలో హోమ్ కేర్ లో 50, జి ఎం ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ లో 50 ఖాళీలను భర్తీ చేయుటకు ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. ఈ ఉద్యోగాలకు డిగ్రీ, ఎం బి ఏ, బి ఎస్సి నర్సింగ్, ఏ ఎన్ ఎం, జి ఎన్ ఎం, ఎం పి హెచ్ డబ్ల్యూ అర్హతలు కలిగి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ 15000 ఇవ్వబడునన్నారు.

### కొన్ని కార్మిక సంఘాలు ఈ నెల 16వ తేదీన తలపెట్టిన

# ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి

**- విధులకు హాజరు కండి - లక్ష్య సాధనలో సహకరించండి - సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం విజ్ఞప్తి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తూ, ఆ సమ్మెలో లో సింగరేణి కార్మికులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చాయని, కానీ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధి ంచినవి కావు అని, సింగరేణి యాజమాన్యం తీర్చగలి గినవి కూడా కావు అని, మన సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని అటువం టప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన వలసిన అవసరం ఉందా అని ఒక సారి ఆలోచిం చండి అని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరాం పత్రికా ప్రకటనలో భాగంగా కార్మికులను విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనుకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటు అందిస్తుందని అదే విధముగా నిరం తరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాధిస్తూ సహ కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మనం ఒక్క రోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుంది అని అలాగే కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి



రూ.2,222.46 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించామని మరియు ఆ లాభాల నుంచి లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్ లు ఉద్యోగులకు చెల్లించ ిడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయ డం జరుగుతుందని తెలియ జేశారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మనం 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం అని, మిగిలిన 47 రోజు లలో లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉంది కావున ఈ నెల 16వ తేదీన తలపెట్టిన సార్వ్ర తిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజ రయి 2023-24 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**- నాంది చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదానం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



వసంత పంచమి వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 7 గంటల నుండి సరస్వతి మాతాకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. అనంతరం ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ట్రస్టు అధ్యక్షులు బెల్లపు కొండ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. 1992బి1993 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ట్రస్ట్ గా ఏర్పడి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ట్రస్ట్ సభ్యులు బెల్లపుకొండ శ్రీనివాస్ వారి తల్లిదండ్రులు బెల్లపు కొండ లక్ష్మి -రాజిరెడ్డిల జ్ఞాపకార్థము. అదేవిధంగా కొల్లూరి హరి ప్రసాద్ తన తండ్రి కొల్లూరి కిషన్ జ్ఞాపకార్థము గ్రామంలోని నిరుపేదలైన ఇద్దరికీ సొంత ఖర్చులతో కొనుగోలు చేసి చలో వీల్ చేరు అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా నాంది చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలు అందిస్తున్న నాంది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం పూర్వవిద్యార్థులం ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువత స్ఫూర్తిదాయక గా తీసుకోవాలన్నారు. రక్తదానం చేసిన రక్తంతో ప్రాణాపాయంలో ఉన్న మరొకర్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రతి సంవత్సరం ఇలా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఎం ఏల్ ఎన్ రెడ్డి, సురేష్, తిరుపతి, రజిత ,నాంది చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బెల్లపుకొండ శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి హరి ప్రసాద్, చేతి ధర్మేందర్, బాలే శివప్రసాద్,నల్ల రాజిరెడ్డి, కాసర్ల మల్లారెడ్డి, అల్లం శంకర్, కత్తుల వీరయ్య, అలుగువెల్లి సంపత్ రెడ్డి, ఎండి రసూల్, జక్కుల కుమార్, రానవేన సదయ్య, గుల్బం మునీందర్, పారు పెల్లి శ్రీనివాసరెడ్డి, చిలువేరి సదయ్య,ఎడ్ల కృష్ణ చైతన్య, కంది సంతోష్, గోలి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయునికి దక్కిన అరుదైన గౌరవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



గుండారం గ్రామానికి చెందిన కమాన్పూర్ మండల సీనియర్ విలేకరి జబ్బర్ ఖాన్ ను లొంక కేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి. మంజూర్ సన్మాని ంచారు. ఇటీవల గోదావరి ఖనిలో డాన్స్ మాస్టర్లు దేవా, వీర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవ కార్యక్రమంలో జబ్బర్ ఖాన్ ఉత్తమ విలేఖరిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం లొంక కేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి.మంజూర్ సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంజూర్ మాట్లాడుతూ జబ్బర్ ఖాన్ గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో ఉంటూ విశిష్ట సేవలు అందించారని అన్నారు. ఈ మధ్య నూతనంగా నియామకమైన విలేఖరులు జబ్బర్ ఖాన్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.అలీం పాషా, మోయిజ్ పాషా,మోతిన్ ఖాన్, నేరెళ్ల ప్రదీప్ పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోండి

**-జిఎంలు కొప్పుల వెంకటేశ్వర్లు, నలజాల రాధాకృష్ణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో త్వరలో మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ-3 ఇంచార్జీ జిఎం నలజాల రాధాకృష్ణ లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి ప్రాంతాల యువతీ యువకులు అర్హులని వారు తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ ,తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ పెన్యూర్షిప్ సహకారంతో మొత్తం 8 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని, ఇందులో కాస్మోటాలజీ( మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులపై ఉంటుందని, కాస్మోటాలజీ కోర్సు కు ఇలాంటి విద్యా అర్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, పదో తరగతి పాసై ఉండాలన్నారు. ఒక్కొక్క బ్యాచ్ కు 20 మందికి శిక్షణ ఇవ్వబడును అని, బెల్లంపల్లి, రామగుండం సింగరేణి రీజియన్ పరిధిలోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం-1,2,3, ఏపీఏ, భూపాలపల్లి ఏరియాలకు చెందిన 18 నుంచి 42 ఏళ్ల వయసున్న యువతి యువకులు ఆన్లైన్ ద్వారా www.scclmines.com/apprenticeship లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, మందమర్రి ఏరియా ఎంపీటీసీ నందు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని ఆర్జీ-3& ఏ.పి.ఏ ఏరియా పరిసర ప్రాంతాల యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## వైభవంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని పెద్ద బోంకూర్ గ్రామ హై స్కూల్ లో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వసంత పంచమి (జ్ఞాన సరస్వతీ మాత జన్మదినం) వేడుకలు పూజాది కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు. బ్లూ పెన్, బ్లాక్ పెన్ లు, స్కేల్, హాల్ టికెట్ కవర్ లు అందిస్తూ సరస్వతి అనుగ్రహంతో అందరూ ఉత్తీర్ణత తోపాటు10/10 మార్కులు సాధించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్, కారుపాకల నాగరాజు, దామరకుంట శ్రీనివాస్, మడుపు కృష్ణమాచారి, కొత్తూరి సదానందం, కల్వల తిరుపతి గౌడ్, అజయ్ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## ుమినీ మేడారం మీర్జంపేట్ సమ్మక్క సారలమ్మ జాతర.

**- జాతర ఏర్పాట్లలో నిమగ్నమైన కమిటీ సభ్యులు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మినీ మేడారం గా పిలవబడే కాల్వశ్రీ రాంపూర్ మండలం మీర్జంపెట్ లో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాటు పనులు చురుకుగా సాగుతు న్నాయి. జాతరకు వచ్చే భక్తుల కోసం నీటి వసతి, విద్యుత్ దీపాల ఏర్పాటు, రహదారి మరమ్మతులు, స్నానాల ఘట్టాల ఏర్పాటు, అమ్మవారి గద్దెల అలంకరణ తదితర సౌకర్యాల ఏర్పాట్లు కమిటీ సభ్యులు పూర్తి చేస్తున్నారు. సమ్మక్క వద్దకు వచ్చే రహదారి మరమ్మతు పనులు చేపట్టారు.రహదారిపై మొరంపోసి చదును చేస్తున్నారు. కొలిచిన వారికి కొంగు బంగారం ల కొర్కెలు తీర్చే దేవతలుగా మీర్జంపెట్ సమ్మక్క సారక్కలు పేరుగాంచారు. గత 50 ఏళ్లుగా మానేరు తీర ప్రాంతంలో అన్ని సౌకర్యాలతో ప్రజలకు ఏ ఇబ్బందులు కలగకుండా జాతర ఏర్పాట్లను కొనసాగిస్తున్నామన్నారు. దేవతల దర్శనం కోసం భూపాలపల్లి, మహారాష్ట్ర, కరీంనగర్, వరంగల్, హైదరాబాద్, పెద్దపల్లి, మంథని, జమ్మికుంట తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు మొక్కులు తీర్చుకొని అమ్మవారి సేవలో తరించి పోతారన్నారు. ఇక్కడి దేవతలను ఎంత పిలిస్తే అంతా మంచి జరుగుతుందన్నారు. గత కొన్ని రోజుల నుండి భక్తుల మధ్యలో నానుడి అని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోవాలని కోరారు. జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్, వైస్ చైర్మన్ మూల రాజు, కోశాధికారి కెక్కెర్ల రాజమల్లు, అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉయ్యాల సుమన్, క్యాషియర్ రామిడి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పుప్పాల నాగార్జున రావు, సిరికొండ కొమురయ్య, మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం, కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉయ్యాల నరేష్, ఉయ్యాల రాజసాబ్, తిప్పని తిరుపతి, పుల్లూరి సదానందం, పుల్లూరి రాజయ్య, పుల్లూరి రవికుమార్, పుల్లూరి సాగర్, సిరికొండ అశోక్, ఉయ్యాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన వ్యాపారస్తులు తొడుపునూరి శారద- కరుణాకర్ ల 35వ పెళ్లిరోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్స్ తదితర వస్తువులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యాపారస్తులైన శారద కరుణాకర్ లకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పెళ్లిరోజు సందర్భంగా విద్యాసామాగ్రి అందించిన వ్యాపార దంపతులను ఈద జనసేన జిల్లా అధ్యక్షులు కూస సతీష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కూస సతీష్ ,ఇమ్మడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాల ఆవరణలో బుధవారం ఘనం గా వసంత పంచమి వేడుకలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా శ్రీ జ్ఞాన సర స్వతి దేవి పూజా, విద్యార్థులకు సామూ హిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లతో పాటు పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి - భారతి దంపతులు, ఉపాధ్యాయురాళ్లు రాజమణి, భూలక్ష్మి, శారద, గౌతమి ఋుతువ్య, రాసవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులను అధికంగా వాడొద్దు...

**సూర్య, సెంటినరీ కాలనీ**

రసాయన ఎరువులను మోతాదుకు మించి అధికంగా వాడవద్దని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ రైతులకు సూచించారు. కమాన్పుర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో క్షేత్ర స్థాయిలో బుధవారం పర్యటించి రైతులకు పంటల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించడంతో పాటు విలువైన సలహాలు, సూచనలు అందజేశారు. యూరియా ఎరువులను అధికంగా వాడితే భూసారం తగ్గి పంట దిగుబడికి నష్టం



వాటిల్లుతుందని వివరించారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడటం వల్ల రైతులకు వృధా ఖర్చు అవుతుండడంతో పాటు పంటకు చేటు కలుగుతుందన్నారు. పంటలకు చీడపీడలు వ్యాపిస్తే వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ఎరువులను లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద కొనుగోలు చేసి ఎందుకు సంబంధించిన రషీద్ ను భద్రపరుచుకోవాలి సూచించారు. యాజమాన్య పద్ధతులపై ఎలాంటి సందేహాలు ఉన్నా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని రైతులను కోరారు. ఈ క్షేత్ర స్థాయి సందర్శలో ఏ. ఈ. ఓ ఆజ్మీరా సురేష్ నాయక్ ఉన్నారు.

## జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పై వీగిన అవిశ్వాసం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పై పెట్టిన అవిశ్వాసం కోరం లేక వీగిపోయినట్టు జగిత్యాల ఆర్ డి వో నరసింహా మూర్తి ప్రకటించారు. వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మాణం చేస్తూ గత నెల 16 న కౌన్సిలర్లు కలెక్టర్ షేఖ్ యాస్మిన్ భాషా కు నోటీసు అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కౌన్సిలర్లతో మున్సిపల్ సమావేశ మందిరంలో ఆర్ డి వో నరసింహా మూర్తి సమావేశం ఏర్పాటు చేశారు. అవిశ్వాసం నెగ్గడానికి 31 మంది కౌన్సిలర్లు హాజరు కావాల్సి ఉండగా కేవలం 10 మంది మాత్రమే హాజరు కావడంతో వైస్ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్టు ఆర్ డి వో ప్రకటించారు. అయితే అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు హాజరు కాకపోవడం పట్ల 35 వ వార్డు కౌన్సిలర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిమ్మల్ని నమ్మి గెలిపించిన ప్రజలను మోసం చేస్తున్నారని, అధికారుల విలువైన సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఖాళీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు చేయూత..!

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని పలు కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చేయూత అందించారు. కమాన్ పూర్, సిద్దిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ చెందిన మాదాసు సమ్మక్క( 60), శాలపల్లెకు చెందిన మాటేటి రమేష్ ( 50) ఇటీవల ప్రమాదవశాత్తు అనారోగ్యం కారణం చేత మరణించారు. సమాచారం తెలుసుకున్న కమాన్ పూర్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి తమ వంతు సాయంగా సుందరం ఫౌండేషన్ సంస్థ తరపున 25 కిలోల బియ్యం అందజేసి వారికి మేమున్నామనే భరోసా కల్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీద వారికి ఏ ఆపద వచ్చిన తమ సంస్థ ఎన్నో రకాలుగా ఇప్పటివరకు అన్ని విధాల సహాయం చేసిందని ముందు ముందు ఇంకా తమకు సాధ్యమైన మేరకు సాయం చేస్తూనే ఉంటామని బోనాల వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగపల్లి , మాటేటి కుమార్, అంబటి కనకయ్య, గోస్కి లింగయ్య, చిప్పకుర్తి అరవింద్, గెల్లు లింగయ్య, కన్నూరి నగేష్, శ్రీకాంత్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం..

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి మండలంలోని కూనారం రైల్వే గేటు దగ్గర బుధవారం రాత్రి గుర్తుతెలియని శవం పట్టాలపై పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సుమారు 45-50 సంవత్సరాల వయసు గల మగ వ్యక్తి కునారం రైల్వే గేట్ కి దగ్గరలో రైల్వే ట్రాక్ పై గూడ్స్ ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని మృతిని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలుపు ఫుల్ షర్టు పై బ్లూ నిలువు గీతల డిజైన్ షర్టు,బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించాడని మృతుడి వివరాలు తెలిసినచో 9949304574, 8712658604 నందు సంప్రదించాలని రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించినట్లు పోలీస్ లు తెలిపారు.

## అయోధ్య రామయ్యకు వత్తులు తయారు చేసిన సాయి మహిళా సమితి

**సూర్య, చొప్పదండి**



అంతర్జాతీయ శ్రీ క్రిష్ణ సమితి వారు అయోధ్య రామయ్యకు ధీపోత్సవ వత్తులు, కోటి తలంబ్రాల వడ్లు అక్షింతలు తయారు చేయడానికి చొప్పదండి సాయి మహిళా సేవా సమితి బృందం కు అందచేశారు. సేవా సమితి వారు, మొదట గా ధీపోత్సవ వత్తులు తయారు చేసి నియోజకవర్గ ఇంచార్జి దూస రాము ద్వారా సేవా సమితి సభ్యులు దండె లావణ్య అద్వర్యంలో శ్రీక్రిష్ణ సమితి కి ఈరోజు అందజేశారు. మొదటగా వత్తులు ఇంత త్వరగా తయారు చేసి అందజేసినందుకు సేవా సమితి బృందాన్ని నలుమాచు రాణి చంద్రశేఖర్, ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, దూస రాములను అభినందించారు. ఈ కార్యక్రమంలో దూస లావణ్య, దండె జమున తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



జగిత్యాల డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన రఘు చందర్ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం లో ఎస్పీని కలిసి పూల మొక్కను అందచేశారు.

## సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గం రద్దు

### - బిఆర్ఎస్ నాయకులకు ప్రభుత్వం షాక్

**సూర్య - సుల్తానాబాద్**



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియమించబడిన సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం రద్దు చేసింది. ఈ మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జీవో ఆర్టి నెం. 252, తేదీ: 12.02.2024 ద్వారా చైర్ పర్సన్ బుర్ర మౌనిక, వైస్ చైర్మన్ అన్నేడి మహిపాల్ రెడ్డితో సహా సభ్యులందరి పదవులను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సుల్తానాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం షాక్ ఇచ్చినట్లైంది. మార్కెట్ కమిటీ పాలకవర్గం రద్దు కావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే లోక్ సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన పాలకవర్గాన్ని నియమిస్తారనీ తెలుస్తోంది. అలాగే సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి పర్సన్ - ఇంచార్జి గా వరంగల్ ప్రాంతీయ మార్కెటింగ్ ఉప సంచాలకులు అజ్మీరా రాజును నియమిస్తూ మార్కెటింగ్ సంచాలకులు లక్ష్మీబాయి ఉత్తర్వులు జారీ చేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య ఇబ్రహీంపట్నం..**



ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఏడు లక్షల రూపాయలతో మల్లన్న దేవాలయానికి వెళ్లే రహదారి సి సి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఫోన్కంటి వెంకట్ గ్రామ ప్రత్యేక అధికారి మల్లేష్ పంచాయతీ కార్యదర్శి రాజన్న కాంగ్రెస్ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షుడు కోటగిరి చైతన్య నాయకులు దూదిగాం గంగాధర్ లక్ష్మణ్ కమలాకర్ రెడ్డి బండి రాజేష్ బద్దం రాజారెడ్డి బండి విజయ్ సిద్ధార్థ లక్పతి రెడ్డి శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి రాజేష్ జయకర్ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పేదల ఆకలి తీర్చడమే సేవాదల్ లక్ష్యం

**సూర్య, కోరుట్ల టౌన్.**



కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ దేవాలయంలో వసంత పంచమిని పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అన్నం కూరలు మిగలగా విషయం తెలుసుకున్న కోరుట్ల సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు అన్నం, కూరలను పట్టణంలోని సుమారు 150 మందికి పంపిణీ చేసి వారి ఆకలి తీర్చడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎక్కడైనా ఫంక్షన్లలో అన్నం కూరలు మిగిలితే వృధా చేయకుండా నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు. మేము అందుబాటులో లేని పక్షంలో మీరే స్వయంగా పంపిణీ చేసి నిరుపేదల ఆకలి తీర్చాలని కోరారు.

## అమర జవాన్లకు కొవ్వొత్తులతో నివాళి ...

**సూర్య బోయిన్పల్లి**



పుల్వామా ఉగ్రదాడిలో దేశ రక్షణ కోసం ప్రాణాలను విడిచిన అమర జవాన్లకు బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో చౌరస్తా వద్ద బుధవారం వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ , బోయినపల్లి ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోలు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవోగా నీర్ల రమాదేవి బాధ్యతలు స్వీకరించారు. అటు జగిత్యాల అర్బన్ మండల పరిషత్ ఎంపీడీవోగా వేముల విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. వేరు వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలకు సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీవో సలీం, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, టైపిస్ట్ లు మాధవి, రమ్య, ఈజీఎస్ ఆపరేటర్ లక్ష్మణ్, సిబ్బంది భాస్కర్, వెంకటరమణ, ప్రవీణ్, పర్యవేక్షకులు గంగాధర్, కార్యాలయ సిబ్బంది,ఈ పంచాయతీ ఆపరేటర్లు, ఉపాధి హామీ పథకం ఏపీవో సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన బాలికల గురుకుల విద్యార్థులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో చదువుతున్న జె నయనశ్రీ, ఐ నేహ జి.హాసిని,డి అన్సిక లు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల మినిస్టేడియంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు ఈ నెల 16నుండి18 వరకు సూర్యాపేటలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయ్యేందుకు కృషి చేసిన పి.డి,పిఈటి లు రమ్య,రవళి లను ప్రిన్సిపాల్ అభినందించారు

## రైతులకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### - పిసిసి కార్యదర్శి గోగూరి మహిపాల్ రెడ్డిలి

**సూర్య కొడిమ్యాల**



రైతుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా మేడిపల్లి సత్యం చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగ గతంలో ఎప్పుడు లేని విధంగా చొప్పదండి రైతులకు సకా లంలో సాగునీరు అందుతుందని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు ఎల్లంపల్లి నీరు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని మైసమ్మ చెరువులోకి విడుదల సంద ర్భంగా వారు ప్రత్యేకంగ మాట్లాడారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులు పంటపొలాలు ఎండిపోతున్నాయని ప్రతి పక్షనాయకుడిగా మేడిపల్లి సత్యం రైతులతో కలసి రోడ్డు ఎక్కి ధర్నా చేస్తే తప్ప నీరు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కారణంగానే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ వళ్ళ సకాలంలో పంటపోలాలకు నీళ్లు రావడం వళ్ళ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని సకాలంలో సాగు నీరు అందించినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతు మైసమ్మ చెరువు వద్ద నీళ్లకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్, మాజీ కె,డి,సి,సి,బి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బండి లక్ష్మిరాజం, లక్ష్మారెడ్డి, భూషణ్ రెడ్డి, దిల్లిప్,తాజోద్దిన్ మర్రిపల్లి శంకర్, ముత్యంరెడ్డి, తాళ్లపల్లి అంజయ్య, సురేందర్ రెడ్డి,రాఘవరెడ్డి, చెల్ల లక్ష్మణ్, రాములు,కిషన్ రెడ్డి, కంచర్ల రవి,దోమకొండ నర్సయ్య,రైతులు రవీందర్ రెడ్డి, జనార్ధన్, పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయడం రాదు ప్రజలను రెచ్చగొట్టే మాటలు తెలుసు

**సూర్య తంగళ్లపల్లి**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు వేములవాడ, కొండగట్టు ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తెచ్చావు, సిరిసిల్ల నియోజకవర్గానికి ఎన్ని నిధులు ఇచ్చావో చెప్పాలి.ఎన్నికల సమయంలో యాత్రలు తప్ప అభివృద్ధి,సంక్షేమం అంటే నీకు తెలుసా,రాముడి పేరు మీద ఓట్లు అడగడం తప్ప బండి సంజయ్ కు అభివృద్ధి ఎలా చేయలో తెలియదు.దేవుడి పేరు చెబుతూ రాజకీయాలు చేయడం తప్ప బండికి ఏం తెల్వదు. అధికారం కోసం దేశ ప్రజలను నిండ ముంచుతున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో మీరు పని చేస్తున్నారు.అభివృద్ధి చేయడం రాదు



కానీ ప్రజలను రెచ్చగొట్టే మాటలు తెలుసు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మిరు చేసింది ఇక్కడ ఏం లేదు. పొన్నం ప్రభాకర్ ఇక్కడ ఎంపీగా ఉన్నప్పుడు ఈఎస్ఐ హాస్పిటల్,కేంద్రీయ విద్యకాయం మంజూరు చేయించారు.నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఆగం జేస్తుంది మీరు,లిక్కర్ స్కం లో ఇరుక్కున్న కవిత ను కాపాదడంలో మీ పార్టీ పాత్ర ఉంది.నేరెళ్ల ఘటనలో చిత్ర హింసలకు గురైన బాధితులకు మీ కేంద్ర ప్రభుత్వం తరపున ఏటువంటి న్యాయం జరగలేదు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నెరల్లా నరసింగం గౌడ్,మండల ఉపధ్యక్షులు శ్రీకాంత్,రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పరుశురాం,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గడ్డం మదుకర్,జిల్లా మానవ హక్కుల యువజన విభాగం అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,మండల నాయకులు కటకం రాజశేఖర్,కొత్త రవి,జిల్లా ఫిషర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, మండల నాయకులు కొల శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## నీరుపేద యువతీ వివాహానికి బెంద్రం తిరుపతి రెడ్డి కానుక.

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిననిరుపేద కుటుంబమైన కుంబాల మల్లయ్య -రాజవ్వ కూతురు సుమాంజలి – ప్రవీణ్ కుమార్ల వివాహానికి బి టి ఆర్ పౌండషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి రూ. పది వేల విలువ గల టేక్ మంచాలను కానుక గా పెళ్లి పందిట్లో అందజేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాల కుమార్తెల వివాహలకు సహాయ సహకరాలు ఉంటాయని తెలిపారు.నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు బండారిరాజు, బొల్లారంప్రసన్న, దండవేణిరజినీకాంత్, మామిడి హరీష్,గొలుకొండ నాగరాజు, దాసరిరవి, సురేష్,అనిత లున్నారు.

## కోనరావుపేట ఎంపిడిఓగా శశికళ బాధ్యతలు స్వీకరణ

**సూర్య కోనరావుపేట**



రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం శశికళ బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లాలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిన శశికళ కోనరావుపేట ఎంపీడీవోగా, కోనరావుపేట ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ఓదెల రామకృష్ణను ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు బదిలీ చేసింది.ఈ నేపథ్యంలోనే కోనరావుపేట ఎంపీడీవోగా శశికళ బాధ్యతలు స్వీకరించారు.

## బోయినపల్లి ఎంపీడీవో గా జయశీల బాధ్యతలు స్వీకరించారు..

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు ఎంపీడీవోగా జయశీల బాధ్యతలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ గంగా తిలక్, సూపర్డెంట్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ ఆరిఫ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ ఏపిఎం సబిత. ఈ సందర్భంగా ఎంపీడీవోకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అయోధ్య శ్రీరామ ప్రసాదం..

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామం నుండి బొంగాని అశోక్ గౌడ్ ,రాచర్ల రాజేశం అయోధ్య శ్రీరాముని దర్శనం చేసుకున్న సందర్భంగా… అయోధ్య నుండి ప్రసాదం తీసుకువచ్చి గ్రామం లోని శ్రీ సుగ్రీవ స్వామి దేవాలయం వద్ద అందరికీ పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవాలని పాడి పంటలు మంచిగా పండాలని అందరూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంగాని అశోక్, రాచర్ల రాజేశం, గంధ్ర నర్సింగరావు, బీమారి లక్ష్మినారాయణ, చిలుముల రమేష్, మొగిలోజి సతీష్ , తంగళ్ళపల్లి భూమేష్ ఎన్నం మహేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా వసంతపంచమి వేడుకలు.

**సూర్య.ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని వాణీనికేతన్ హై స్కూల్లో వసంతపంచమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహానికి పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత రుతువుకు స్వాగతం పలికే పండుగగా వసంతపంచమిని జరుపుకోవడం జరుగుతుందని, దీనినే చదువుల తల్లి సరస్వతిదేవి జన్మదినంగా భావిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాద్యాయులు శ్రీనివాస్, మల్లేశం, రాజు, రమేష్, సంతోష్, రాజు, సుమంగళి, రేఖ, లావణ్య, సునంద, కళ్యాణి, మహాలక్ష్మి, రేవతి, మౌణిక, స్వాతి. శోభ, మౌణిక, షమీమలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ఎంపిడిఓ గా శ్రీనివాస మూర్తి బాధ్యతలు.

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా శ్రీనివాసమూర్తి బాధ్యతలు బుధవారం స్వీకరించారు.గత కొన్ని నెలలుగా ఎంపిఓ మీర్జా ఎంపిడిఓ గా అదనపు బాధ్యతలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా లో పని చేసిన శ్రీనివాస మూర్తి ని ఇల్లంతకుంటకు నియమిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఉత్తర్వులు మంగళవారం జారీ చేయగా బాధ్యతలు చేపట్టారు. పలువురు ఎంపిటిసి,మండల పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## వరుస దొంగతనాలతో భయబ్రాంతులకు గురవుతున్న ప్రజలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరస దొంగతనాలు జరుగుతున్నాయి.నిన్నటి రోజు సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ లో ఓ ఇంట్లో దొంగలు చొరబడి వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు.ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతు న్నారు.తాజాగా సిరిసిల్ల పట్టణంలోని సిరిసిల్ల డిఎస్పి నివాసం ఉంటున్న అపార్ట్మెంట్లోనే రాత్రి దొంగతనం జరిగింది.రెండవ అంతస్తులు ఉన్న వ్యవసాయ అగ్రికల్చర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న సంపత్ ఇంట్లో రాత్రి దొంగతనం జరిగింది. సంపత్ కుటుంబ సభ్యులంతా వివాహ వేడుకలకు బంగారు ఆభరణాలతోనే వెళ్ళగా ఇంట్లో చొరబడ దొంగలకు కేవలం వెండి వస్తువులు మాత్రమే కనిపించడంతో వాటిని దొంగలు ఎత్తుకెళ్లారు. సిరిసిల్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అహంకారపు మాటలు మానుకో కేసీఆర్

**- నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి**

**సూర్య. ఇల్లంతకుంట**



ప్రజలు బుద్ధి చెప్పిన మానుకోకుండా అహంకారపు మాటలు మాట్లాడటం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగదని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ ప్రతినిధి పసుల వెంకటి, మండల పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తెచ్చింది నేనొక్కన్నే అని కేసీఅర్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ కాదని,వందల కుటుంబాల ఆత్మ బలిదానాల మీద తెచ్చుకున్న తెలంగాణ అన్నారు.మంగళవారం నల్గొండ బహిరంగ సభలో శ్రీకాంతా చారి కుటుంబానికి ఎం న్యాయం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేసి నల్గొండ సభ లో మేడిగడ్డ లో 4 పిల్లర్లు కుంగితే ఏం అవుద్ది అని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.ప్రాజెక్టుల పేరుతో ప్రజా సొమ్మును దుర్వినియోగ చేసినట్టు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పెద్ద లింగాపూర్ ఎంపిటిసి కరివేద స్వప్న కారుణాకర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల ప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బడుగు లింగం, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జమాల్, టౌన్ అధ్యక్షులు మామిడి నరేష్, ఫిషరీష్ మండల అధ్యక్షులు జెట్టి మల్లేశం, ఎస్సి సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం, ఎస్సీ సెల్ కార్యదర్శి కాసుపాక రమేష్, నాయకులు ఎలుక అనిల్ కనక రెడ్డి దామోదర్ రెడ్డి తదితరులున్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపులపై కఠిన చర్యలు

**- ఏడీ మైన్స్ ఎం.రఘుబాబు..**

**సూర్య బోయినపల్లి**



అక్రమ మట్టి తవ్వకాలు, నిల్వలు, తరలింపులపై కఠిన చర్యలు తప్పవని, చట్ట ప్రకారం మైనింగ్ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని మైనింగ్ శాఖ సహాయ సంచాలకులు ఎం.రఘుబాబు తెలిపారు. మంగళవారం బోయినిపల్లి మండలం కేంద్రంలో 567 సర్వే నెంబర్ గల స్థలంలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 1500 మెట్రిక్ టన్నుల చెరువు మట్టిని గుర్తించి, 1 లక్షా 80 వేల రూపాయల జరిమానా విధించి, ప్రభుత్వ ఖజానాలో జమ చేశారు. అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై మార్చి 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఖనిజాలను తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా మైనింగ్ శాఖ నుండి అనుమతి పొందాలని, లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏడీ స్పష్టం చేశారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా, తవ్వకాలు చేసినా, నిల్వ చేసినా సమాచారం అందించాలని తెలిపారు.

## పర్సు పోగొట్టుకున్న భక్తుడికి పర్సును అందజేసిన ఏఎస్ఐ

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి వచ్చిన కొడిమ్యాల మండలం తిమ్మాయపల్లె గ్రామానికి చెందిన సూర్య కళాదర్ కొండగట్టుకు వచ్చే దారిలో బుజ్జపోతున్న పార్కింగ్ వద్ద పర్సును పోగొట్టుకోగా అందులో డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా తన ఫోన్ నంబర్ ద్వారా సమాచారం అందించగా బుధవారం అతనికి పర్సు తో పాటు అందులోని 750 రూపాయలు ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డ్ ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డు 2 ఎటిఎం కార్డ్స్ లను ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ అందజేశారు ఈ సందర్భంగా సూర్య కళాదర్ ఎఎస్ఐ చిలుక శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రతి బ్యాంకు ఖాతాదారుడు ఇన్సూరెన్స్ పథకంలో చేరాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రతి బ్యాంకు ఖాతాదారుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పథకంలో చేరాలని నాస్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పిలుపునిచ్చారు. సిరిసిల్ల కేంద్ర సహకార బ్యాంకులో ఇటీవలే గండి లచ్చిపేటకు చెందిన బల్లెపు స్వామి మృతిచెందగా వారి భార్య భూమవ్వకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును నాస్కప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగా కొండూరి మాట్లాడుతూ ప్రతి బ్యాంకు ఖాతాదారుడు విధిగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంజివై పథకంలో చేరాలని పిలుపుని చ్చారు.నిరుపేదలకు ఇబ్బంది కలగద్దని ఉద్దేశంతో నేరుగా బ్యాంకు ద్వారానే ఇన్సూరెన్స్ డబ్బు చెల్లిస్తున్నామని అన్నారు.ప్రమాదవశాత్తు లేదా సాధారణ మరణం చెందితే 2 లక్షల రూపాయల ప్రమాద బీమా అందుతుందని కొండూరి రవీందర్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ బత్తిని కమలాకర్,సిరిసిల్ల పిఏసిఎస్ చైర్మన్ బండి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత బుచ్చయ్య సంస్మరణ సభ.

**సూర్య ఓదెల**

ఓదెల మండలం అబ్బిడి పల్లి గ్రామానికి చెందిన జింకిరి బుచ్చయ్య ఇటీవల మరణించడంతో వారి నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ద్వారా సేకరించి ఇద్దరు అందులకు చూపు ప్రసాదించారు. ఈ సందర్భంగా బుధవారం రోజు సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షుడు డాక్టర్ వేణు ఆధ్వర్యంలో బుచ్చయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి పలువురికి నేత్ర, అవయవ దానాల పై అవగాహన కల్పించారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందనలు తెలుపుతూ జ్ఞాపికను అందజేశారు.

# అతి వేగం, అజాగ్రత్తగా వల్లే ఎక్కువ ప్రమాదాలు..

## - జిల్లా పోలీస్ శాఖ చర్యల వల్ల తగ్గిన రోడ్డు ప్రమాదాలు. - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ లో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో పరిధి లో హెల్మెట్ ఆవశ్యకత, సీట్ బెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ,డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, డేంజరస్ డ్రైవింగ్, గూడ్స్ వెహికల్ క్యారింగ్ ప్యాసింజర్, సిగ్నల్ జంపింగ్ చేయడం, లెఫ్ట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేయడం వీటి పైన 110 కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, భారీ వాహనలైన లారీ, ట్రాక్టర్, టిప్పర్ వంటి వాహనాలకు వెనుక వైపున రేడియం స్టిక్కర్ అంటించడం



జరిగిందన్నారు. ట్రాఫిక్ నియమాల పై విద్యార్థులకు వెయ్యి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని పోలీస్ శాఖ ఎన్ని చర్యలు చేపట్టిన ప్రజలు కుడా భాగస్వామ్యం అయితేనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ రోడ్ సేఫ్టీ బ్యూరో ని ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఈ విభాగం పరిశీలించి రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలుపై ఈ విభాగం అధికారులు నివేధిక అందజేస్తారని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల వల్ల 2022 సంవత్సరంతో పోలిస్తే 2023 సంవత్సరంలో 25 రోడ్ ఆక్సిడెంట్ మరణాల సంఖ్య మరియు 43 గాయపడిన వారి సంఖ్య తగ్గాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల ను పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అందులో బాగంగా పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆదేవిదంగా హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్,



విలేజెస్ కి ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ పై అవగాహన కల్పిస్తునామని అన్నారు. జిల్లా లో ఉన్న 44 బ్లాక్ స్పాట్స్(ప్రమాదాలు అధికముగా జరుగు ప్రదేశాలు) ను పంచాయతీ రాజ్ మరియు ఆర్%డ%బి ప్రబుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణ పై దృష్టి సారిస్తునామని అన్నారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదం జరిగితే ఒక నిండు జీవితం బలి కావడం జరుగుతుందని ప్రజలు వీలైనంతవరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ లను ఇచ్చారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలకు సంబంధించిన పోస్టర్ ను, కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకరరావు , డిఎస్పీ రఘు చందర్, , టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఇన్స్పెక్టర్ రఫీ ఖాన్, ట్రాఫిక్ ఎస్. ఐ రామచంద్ర%శీ% , ఎస్జీవో గన్ శ్యామ్ ఓజా, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఇసుక స్థంభం వరకు ఊరేగింపుగా తీసుకవెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వసంతం చల్లుకొని స్వామివారిని తిరిగి దేవస్థానంనకు తీసుకవచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం రెనవేషన్ కమిటి చైర్మన్ ఇందారపు రామయ్య, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు , సూపరింటెండెంట్ ద్యావల్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నంభి నరసింహ మూర్తి, అశ్విన్ కుమార్, నేరెళ్ల సంతోష్ కుమార్, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా 95 మంది డిఎస్పీల బదిలీ

## -పెద్దపల్లి ఏసిపిగా గజ్జి కృష్ణ

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ వ్యాప్తంగా 95 మంది డిఎస్పీ లను బదిలీ చేస్తూ బుధవారం రాష్ట్ర డిజిపి రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ లో సిసిఆర్ బి ఏసిపి గా విధులు నిర్వహిస్తున్న గజ్జి కృష్ణను పెద్దపల్లి ఏసిపి గా, ఇక్కడ పనిచేస్తున్న ఎడ్ల మహేష్ ఇటీవల బదిలీ అయిన విషయం తెలిసిందే. అదేవిధంగా మంచిర్యాల ఏసిపి గా రత్నాపురం ప్రకాష్, జైపూర్ ఏసిపి గా ఆరె వెంకటేశ్వర్లు, జగిత్యాల డిఎస్పీగా పనిచేస్తున్న ఎన్.వెంకటస్వామి రామగుండం కమిషనరేట్ సిసిఎస్ కు, జి.మహేష్ బాబును రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ బి డిఎస్పీ గా, వి.మాధవి ని తిరిగి కరీంనగర్ కమిషనరేట్ సిసిఎస్ ఏసిపి గా బదిలీ అయ్యారు. బెల్లంపల్లి ఏసిపిగా పనిచేస్తున్న పి.సదయ్యను ఆసిఫాబాద్ డిఎస్పీగా, జైపూర్ ఏసిపి బి.మోహన్ ను డిజిపి కార్యాలయానికి, మంచిర్యాల ఏసిపి బి.తిరుపతిరెడ్డిని ఖమ్మం రూరల్ ఏసిపి గా, మెట్ పల్లి డిఎస్పీ వంగ రవీందర్ రెడ్డిని మణుగూరు ఏసిపి గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.



గజ్జి కృష్ణ



రత్నపురం ప్రకాష్



వెంకటేశ్వర్లు

# రామగుండం సిపిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా ఎం.శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఇక్కడి కమిషనరేట్ పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. తదుపరి మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్ తో పాటు ఇతర పోలీసు అధికారులు సిపికి మర్యాదపూర్వకంగా మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపి శ్రీనివాసులు మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, వినియోగం పూర్తిస్థాయిలో రూపుమాపేందుకు కాస్త కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, ఈ వ్యవహారంలో ఎవరు ఉన్నా.. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్య కళాశాలలో ర్యాగింగ్ అనే పదం వినపడకుండా ప్రయత్నిస్తామని, తెలియని తనం, ఆకతాయిగా ర్యాగింగ్ చేసిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, మళ్లీ ఆ పదం వినపడకుండా చేస్తామని చెప్పారు. తన హయాంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ కు పెద్దపీట వేస్తామని, సామాన్య ప్రజలకు మాత్రమే ఫ్రెండ్లీ



పోలీసింగ్ వర్తిస్తుందని వివరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ల్యాండ్ మాఫియా ఇతరత్రా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ప్రజలకు నష్టం జరిగే పనులు చేసే వారికి చట్ట పరిధిలో శిక్ష తప్పదని సిపి శ్రీనివాసులు హెచ్చరించారు. అనంతరం మంచిర్యాల డీసీపీ, పలువురు ఏసీపీ లతో సమావేశమైన సిపి రామగుండం పోలీస్ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులు, ఏ తరహా నేరాలు ఇక్కడ తరచూ జరుగుతుంటాయి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# హత్య కేసు లో నిందితుడి అరెస్ట్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో యువకుడి హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డీ ఎస్పీ నాగేంద్ర చారి పేర్కొన్నారు. ఆయన వివరాల ప్రకారం ఓల్డ్ అర్బన్ కాలనికి చెందిన కోరుకుంట్ల బాబు, కురుకుంట్ల శ్రీధర్ గత 3 సంవత్సరాల క్రితం నుండి స్నేహితులుగా ఉండేవారు. ఆ సమయంలో బాబు బైక్ కొనుక్కోగా, ఇద్దరిమద్యన వచ్చిన చిన్న గొడవల కారణంగా బండిని శ్రీధర్ పెట్రోల్ పోసి తగల పెట్టాడు. ఈ విషయంలో గొడవలు పెరిగి తీవ్రం అయ్యాయి. బాబు తన స్నేహితుడు అయిన శ్రీధర్ పై కక్ష పెంచుకొని, తరుచు గోడవపడుతుండేవాడు. శ్రీధర్ ని ఎలాగైనా చంపాలి అని ఉద్దేశ్యంతో శ్రీధర్ కి బాగా మద్యం తాగించి, తన వెంట తెచ్చుకున్న కత్తితో గొంతును కోసి హత్య చేసి, శ్రీధర్ బండిని ఎత్తుకుపోయి, తప్పించుకు తిరుగుతున్న కోరుకుంట్ల బాబు ను ఈ రోజు పోలీస్ వారు నమ్మదగిన సమాచారం తో శివపార్వతుల కాలని పక్కన గల నిర్మాణం లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పట్టుకొని, రిమాండ్ కు తరలిస్తున్నట్టు వేములవాడ డీ ఎస్పీ తెలిపారు.

# ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు అమ్మవద్దు...

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, యువత మత్తు మందులకు బానిసలుగా మారకుండా మెడికల్ షాప్ యజమానులు సహకరించాలని,ప్రతి మెడికల్ షాప్ లో సీసీ కెమెరాలు,డి-ఆడిక్షన్ సెంటర్ పోస్టర్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు.జిల్లాలో మెడికల్ షాపులు,ఏజెన్సీల నిర్వాహకులు డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని,యువత మాధకద్రవ్యా లకు బానిసలు కాకుండా అందరు సహకరించాలని జిల్లా ఎస్పీ అన్నారు.మెడికల్ షాపులు,ఏజెన్సీల నిర్వహకులతో ఈరోజు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడుతున్న పరిస్థితులలో గంజాయిపై జిల్లాలో వరుసగా దాడులు చేస్తూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడం లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.ప్రతి మెడికల్ షాప్ ముందు భాగంలో సీసీ కెమెరాల తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని,జిల్లాలో ఏర్పాటు చేసిన డి-ఆడిక్షన్ సెంటర్ కి సంబంధించిన పోస్టర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.జిలాల్లో మత్తు పదార్థాల నిర్మూలనకు జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు మెడికల్ షాప్ యాజమానులు కూడా సహకరించాలన్నారు. యువత సింథటిక్ డ్రగ్స్ వైపుకు ఆకర్షితులవుతున్న నేపథ్యంలో మెడికల్ షాపుల నిర్వాహకులు తరచుగా మత్తు మందుల కోసం వచ్చే వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని కోరారు.



సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని,అదే సమయంలో మెడికల్ షాపుల నిర్వాహకులకు రక్షణ కల్పించే విషయంలోనూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని,సిరిసిల్ల టౌన్ సి.ఐ రఘుపతి,మెడికల్ షాప్ యజమానులు,మెడికల్ ఏజెన్సీ యజమానులు పాల్గొన్నారు.